RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :98 | ఆదివారం 04 జనవరి 2026 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్



### ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

**రాయపూర్:,మనసాక్షి:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది.



-2లో

## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు

డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు

## అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

సిఎం రేవంత్ తీరు అధ్వాన్నం

అందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదు

మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



-2లో



-2లో

## అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని

దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్

## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత



-2లో

### పేదలకు అండగా నిలవడమే

## సర్కార్ లక్ష్యం

అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు

అసెంబ్లీలో డిప్యూటీ సిఎం భట్టి వెల్లడి



**హైదరాబాద్: ,మనసాక్షి:**పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ..

వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.



## 'నీళ్లు-నిజాలు'పై చర్చ

- కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్
- సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ
- పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి
- శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్

-2లో

సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు.

గోదావరి జలాలు తాకట్టు పెట్టిన కెసిఆర్
మిగులు జలాలపై కెసిఆర్ హామీతోనే
బనకచర్ల జలశక్తి శాఖ సమావేశంలోనే
కెసిఆర్ సలహా అపెక్స్ కౌన్సిల్
సమావేశంలోనూ కృష్ణా జలాలపై రాజీ
అసెంబ్లీలో బండారం బయటపడుతుందనే
ముఖం చాటేసిన నేతలు 'నీళ్లు-నిజాలు'పై
జరిగిన స్వల్పకాలిక చర్చలో సిఎం రేవంత్
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు
అనుమతులు కోరుతూ అసెంబ్లీ తీర్మానం

- నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ
- లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు
- సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

### కూనంనేనిది దివాళాకోరు

## రాజకీయం

మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు

ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్: ,మనసాక్షి:**మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

### బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణాజలాల

## జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఏపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు.



**హైదరాబాద్:,మనసాక్షి:** బిఆర్ఎస్ హయాంలోనే ఏపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు

మిగతా 2లో

### ఆనాడు విపక్షంలో అన్నదేమిా..

## ఇప్పుడు చేస్తున్నదేమిటి



పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా

నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

**హైదరాబాద్:,మనసాక్షి:**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణాజలాల జలదోపిడీ

అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్



మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# అడ్డగోలుగా హైదరాబాద్ విభజన



హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడతామని తెలిపారు.అసెంబ్లీలో కూడా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడడం ప్రతిపక్ష పార్టీ పని అని.. కానీ ప్రతిపక్ష పార్టీని స్పీకర్ నిలువరిస్తున్నారని అన్నారు. గంటన్నర పాటు రేవంత్ రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్న స్పీకర్ అడ్డు చెప్పలేదని మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతనలేదని విమర్శించారు. అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెబుతూనే? అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

హైదరాబాద్: మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం
కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఌాఒఖీ 8, నాలుగు బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు.



# కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

జగిత్యాల: కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృథి వ్యవసాయం చేసే రైతులకు బాసట

## అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్



విజయవాడ: ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# సిఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

అమరావతి పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ? అఓఎఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ -డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.?

# అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

హైదరాబాద్: అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని చెబుతూనే.. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎట్లా ఖర్చు చేస్తారని హరీశ్‌రావు అడిగారని.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర పాటు మా సభ్యులపై అసభ్యంగా మాట్లాడటం దారుణమని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్ అడ్డు చెప్పకుండా.. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకుండా చేయడం అన్యాయమని అన్నారు. ప్రతిపక్షానికి కనీసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి తప్పులను ఎత్తిచూపేందుకు మైక్ ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్వయంగా స్పీకర్ చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మాకు మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడేందుకు కనీసం అవకాశం కల్పించడం లేదని.. అందుకే బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో శాసనసభలో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు.

# 'నీళ్లు-నిజాలు'పై చర్చ



హైదరాబాద్:తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గోదావరి - బనకచర్లకు 2016లో కేసీఆర్ హయాంలోనే పునాది పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జలాల అంశంపై శనివారం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని.. వాటిని వాడుకోవాలని 2015లో జరిగిన కేంద్ర జలశక్తి సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ సలహా ఇచ్చారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే ఏపీ సీఎం చంద్రబాబు బనచర్ల ప్రాజెక్ట్ ఆలోచన చేశారు. కేసీఆర్ హయాంలోనే 2016లో బనకచర్ల ప్రాజెక్ట్‌కు పునాది పడిందని కీలక వ్యాఖ్యలు చేశారు. జల్ శక్తి శాఖ నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేసీఆర్ రెండుసార్లు వెళ్లారని.. కృష్ణా జలాల్లో ఏపీకీ 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని ఆయన ఒప్పుకున్నారని తెలిపారు. కృష్ణా ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చేవరకు ఈ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని సంతకం పెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు కేసీఆర్ మరణ శాసనం రాశారని విమర్శించారు.

కృష్ణా జలాల్లో వాటా పెంపు కోసం 2020లో మరోసారి అవకాశం వస్తే కూడా కేసీఆర్ ఉపయోగించుకో లేదన్నారు. అసలు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేసీఆర్‌కు సంబంధమే లేదని.. ఈ ప్రాజెక్ట్ కోసం మాజీ ఎంపీ విఠల్ రావు మొదటిసారి కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం పార్టీలకతీతంగా ఆనాడు మహబూబ్ నగర్ జిల్లా నేతలు సంతకాలు చేశారన్నారు. 2013లోనే పాలమూరు ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ జీవో ఇచ్చిందని.. విఠల్ రావు లేఖతోనే పాలమూరు ప్రాజెక్టుకు పునాది పడిందని చెప్పారు. ప్రాజెక్ట్ అడిగింది కాంగ్రెస్.. సాధించింది కాంగ్రెస్సేనని.. ఇందులో బీఆర్ఎస్ పాత్ర ఏమీలేదని పేర్కొన్నారు. నీళ్లను ఏపీకి తాకట్టు పెట్టి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. నిజాలన్నీ బయటకు వచ్చే సరికి బహిరంగ సభల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని.. బండారం బయటపడుతుందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 'గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయి.. వాడుకోవాలని జల్‌శక్తిశాఖ భేటీలో కేసీఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ఆలోచన చేశారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశానికి రెండు సార్లు కేసీఆర్ వెళ్లారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారు. కృష్ణా ట్రైబ్యునల్ తుదితీర్పు వచ్చే వరకు దీనికే కట్టుబడి ఉంటామని సంతకం పెట్టారు. వాటా పెంపు కోసం 2020లో మరోసారి అవకాశం వస్తే కూడా కేసీఆర్ ఉపయోగించుకోలేదు. నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతే పార్టీ అని నాడు బయటకొచ్చా. సీఎం కుర్చీలో ఉండి తెలంగాణకు అన్యాయం జరిగేలా ప్రవర్తించను. మేం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర నాది. దానిని ఆపితేనే చర్చలకు వస్తామని
కండీషన్ పెట్టాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిందో లేదో.. నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చు. చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలగాణకు అన్యాయం జరగనివ్వను' అని తెలంగాణ సీఎం రేవంత్ అన్నారు.

జలాలపై గందరగోళం వద్దు నదీ జలాల అంశంపై కేసీఆర్ ఇటీవల ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఇలాంటి కీలకమైన విషయాలను పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని, అందుకే వాస్తవాలను చర్చించడానికి అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాలపై వేర్వేరుగా చర్చించి, ఒక స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా జలాలపై వాస్తవాలను సభ ముందు ఉంచారని రేవంత్ రెడ్డి వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ఆ తర్వాత జరిగిన బీఆర్ఎస్ పాలనలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు నీటి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా ఈ అన్యాయాన్ని సరిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ గారు ఇప్పటికైనా సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం కీలక తీర్మానాలు చేసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం అన్ని అనుమతులు ఇవ్వాలని తీర్మానం చేసింది. అలాగే గోదావరి జలాల తరలింపునకు ఏపీకి కేంద్రం ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కృష్ణా జలాల అంశంపై సుదీర్ఘంగా చర్చించి గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని క్షుణ్ణంగా వివరించారు. అనంతరం 5వ తేదీ ఉదయం 10 గంటలకు అసెంబ్లీని వాయిదా వేశారు

## 'నీళ్లు-నిజాలు'పై చర్చ

హైదరాబాద్ తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు - నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .**

**నల్లగొండ, జనవరి 3, మన సాక్షి.**



సావిత్రిబాయి పూలే 159 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే భారత రాజ్యాంగంలో విద్యా హక్కు చట్టం, సమానత్వ చట్టాలు పొందుపరచడం జరిగిందని అన్నారు. ప్రత్యేకించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు మహిళ విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం బాలిక విద్యకు ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పిందని, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలికలు మహిళల అభ్యున్నతికి కార్యక్రమాల నిర్వహణతో పాటు, బాలికలు మధ్యలోనే బడిమాని వేయకుండా చూడటం, మహిళా అక్షరాస్య పెంపు కై ఉల్లాస్ వంటి పథకాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళలు చదువు నేర్చుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతున్నదని, స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసల్యాడం జరుగుతున్నదని,, మహిళలని చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో సావిత్రి బాయి పూలే ను స్ఫూర్తిగా తీసుకొని వీటన్నిటిని అమలు చేస్తున్నారని, అందువల్ల సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు.
బ్రిటిష్ పరిపాలన కాలంలో అనేక రకాల సామాజిక రుగ్మతలు సమాజంలో ఉండేవని, సతీ సహగమనం, బాల్య వివాహల వంటి వాటిని వ్యతిరేకిస్తూ జ్యోతిబా పూలే చేపట్టిన సామాజిక ఉద్యమంలో సావిత్రిబాయి పూలే భాగస్వామి అయి సామాజిక కార్యకర్తగా పని చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రధాన్యత ఇచ్చారని తెలిపారు. జ్యోతిబాపూలే స్థాపించిన "సత్యశోధన" ద్వారా దేశవ్యాప్తంగా మహిళా విద్య, సంఘసంస్కరణల పై అవగాహన కల్పించారని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు . మహిళకు విద్య ఉన్నప్పుడే సామాజిక సమస్యలు తొలగిపోతాయని, సమాజాన్ని ఎదిరించి మహిళలను చదివించి విద్యాలయాలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి ఆమె పాటుపడ్డారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ,ఆత్మ రక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి ,వెంకటేశ్వర్లు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## జోగిపేటలో ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

**అందోలు, జనవరి03, మనసాక్షి:**



జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాల, బీఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో శనివారం సావిత్రీబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మహిళా జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమె జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వంటి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని సాధిస్తూ మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల చేత విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. సిహెచ్. శ్రీకాంత్ గారు, ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు బి. రాజేశ్వరి గారు, డి.కీర్తన, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజిత, ఉపాధ్యాయులు విఠల్, నర్సింహారెడ్డి, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మాణయ్య, నరోత్తం, హనుమాన్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు డీబీ నాగభూషణం, సీహెచ్.వెంకటేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి:-**



మహిళ లు అన్ని రంగాల్లో ఉండాలని 180 సంవత్సరాల క్రితం ఎన్నో అవమానాలు ఎదిరించి మహిళలకు చదువు చెప్పిన సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో జరుగుతున్న వైజ్ఞానిక సదస్సులో శనివారం జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు,అన్ని మండల విద్యాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ మన జిల్లాలో అత్యధికంగా మహిళ ఉపాధ్యాయురాలు పని చేస్తున్నారని. సావిత్రిబాయి మహిళలకు చదువు చెప్పడానికి ఎన్నో అవమానాలను ఎదిరించి చదువు చెప్పడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఆమె భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారాన్ని మరవరాదని ఇద్దరూ వారి జీవితాన్ని ప్రజలకు అంకితం చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ చైర్మన్ కాంతు కుమార్,జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్,ఏ ఎం ఓ విద్యా సాగర్, జిల్లా ప్రణాళిక అధికారి నాగార్జున రెడ్డి,సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్,జి సి డి ఓ సంగీత, యాదయ్య శెట్టి,మండల విద్యాధికారులు, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహ, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హైమవతి,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి :-**




జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ చట్టాలు, శారీరక ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యత వంటి పలు సామాజిక అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య లు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి చదువు చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. కళాశాలల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి దుష్కృత్యాల వల్ల కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితులు కూడా ఏర్పడుతాయని తెలిపారు. ర్యాగింగ్ కారణంగా చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపివేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరైనా ర్యాగింగ్ లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడినట్లయితే వెంటనే పేట షీ టీం సెల్ నంబర్: 8712670398 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.
అలాగే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు మాదకద్రవ్యాల వల్ల విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం పూర్తిగా దెబ్బతింటాయని తెలిపారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. చదువుపై దృష్టి సారించి, తమ నైపుణ్యాలను పెంపొందించుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో లెక్చరర్లు, షీ టీమ్ పోలీసులు కవిత, జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**మిర్యాలగూడ, జనవరి 03, మన సాక్షి:**

సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలికల వసతి గృహంలో శనివారం నిర్వహించిన సావిత్రి భాయి పూలే 195వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నియోజవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక బిసి మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు సందేనబోయిన జయమ్మ,బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, రజక బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి బిసి బాలికల వసతి గృహ వార్డెన్ పి మంజుల,బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్,జోష్ణ ఇందు,హేమలత శైలజ,మనిషా,అశ్విని ప్రియదర్శిని శ్రీజ,అనన్య,రేణుక,ధనలక్ష్మి,శరణ్య వైష్ణవి,సింధు దివ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయ్ పూలే జయంతి



**మందమర్రి రూరల్03జనవరి మనసాక్షి**

మందమర్రి పట్టణము లో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిరు బహుజన్ సమాజ్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ అధ్యక్షతన సావిత్రిభాయిపూలె జయంతి నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొనిసావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిఅని అన్నారు. భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగాపేద విద్యార్థులకు విద్యాను బోధించారని తెలిపారు. ఈరోజు అన్ని వర్గాలస్త్రీలు ముందున్నారంటే కేవలం ఆనాడు సావిత్రిబాయి పూలే చేసిన సేవలే అని కొనియాడారు. కేవలం వంటింటి కె పరిమితమైన స్త్రీలకు చదువు ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని ఆడవారికి చదువు నేర్పించిన ఘనతసావిత్రిబాయి పూలేదే అన్నారు. అలాంటి వారిజయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని వారు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మతిన్ ఖాన్,మండలఅధ్యక్షులు రహీం బాబా, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు బొల్లి నరేష్, రవి, తిరుపత, గోపి, అయిల్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో చక్కటి ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులు

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి :-**



నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో నారాయణపేట పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు చక్కటి ప్రదర్శన నిర్వహించి తోటి విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన ప్రదర్శనలు విద్యార్థులు తిలకించి వారిని అభినందించారు. ఈ ప్రదర్శనను బ్రిలియంట్ స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రదర్శనను జిల్లా విద్య శాఖ అధికారి గోవిందరాజు తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శనకు వచ్చే తోట విద్యార్థులకు చక్కగా వివరించి తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి రాధ తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం

**బీర్కూర్ (మన సాక్షి) జనవరి 3.**



బీర్కూర్ మండలం లో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. బీర్కూర్ లో గల కస్తూరిబా హాస్టల్లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా బీర్కూరు మండలం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ధర్మ తేజ ఆమె చిత్రపటాన్ని పూలమాల సమర్పించి,
ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులర్పించారు. మహిళల విద్య కోసం సావిత్రిబాయి గారి త్యాగం చాలా గొప్పది అని ఆయన అన్నారు, విద్యనే ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన వారి జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.
సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తూ జ్ఞాన దీపాలను వెలిగిస్తూ విలువల బాటలో విద్యార్థులను నడిపిస్తున్న ప్రతి మహిళా ఉపాధ్యాయురాలికి ధర్మ తేజ సర్పంచ్ 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవ' శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ, ఈ ఓ గంగారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

## క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే

**ధర్మారం, జనవరి, 3: మన సాక్షి,**



ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో జ్యోతి సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. మహిళ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే 195 జయంతి సందర్భంగా అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు, అన్ని పార్టీల నాయకులతో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ,దళిత సంఘాల ఆధ్వర్యంలో, మండలంలోని నాయకులు అందరూ కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు, ఈ కార్యక్రమంలో ధర్మారం వార్డు సభ్యులు దేవి కిషోర్, గాజుల రాజు, అర్ధవెల్లి రజిత రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదే సూర్యనారాయణ(మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్) , దేవి జనార్ధన్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు),సంగ రంజిత్ కుమార్ (బొట్లవనపర్తి సర్పంచ్) బీ ఆర్ ఎస్ పార్టీ , పుస్కూరి రామారావు, (పెద్దపల్లి జిల్లా రైతు బంధు అధ్యక్షులు మాజీ), తుమ్మల రాంబాబు (మాజీ ఎంపీటీసీ సభ్యులు), దేవి రమణ,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలిగయ్య , లక్ష్మణ్ (జిల్లా నాయకులు),

**వివిధ పార్టీ, నాయకులు**

మహమ్మద్ ఆశ్రఫ్ అలీ, కమసాని ఎల్లయ్య, బొంగాని సత్యనారాయణ, దేవి లక్ష్మి రాజం, మహమ్మద్ రఫీ, గుమ్మడి రమేష్( వికలాంగుల మండల అధ్యక్షులు) కనగంటి గంగయ్యా (వికలాంగుల గౌరవ అధ్యక్షులు) గుమ్మడి శివ కృష్ణ (కిట్టు), మందపల్లి మహేందర్, తల్లపెల్లి తిరుపతి, సు%శీ%చూ ప్రశాంత్, బోయినీ రాజు, లావుడియా తిరుపతి నాయక్, సోన్నాయిల గంగయ్య, మల్యాల వెంకటేశం, నాడం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు,

## శెట్టిపాలెంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**వేములపల్లి, మన సాక్షి:**



మండలంలోని శెట్టి పాలెం గ్రామంలో అణగారిన జీవితాలలో వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు పితృస్వామ్య మరియు కుల వివక్షతతో నిండిన సమాజాన్ని సవాల్ చేసిన గొప్ప సామాజిక విప్లవకారిణి అజ్ఞానంలో అణగారిన వర్గాల మహిళలను చైతన్య పరచడమే లక్ష్యంగా ఆమె పోరాడారు. విద్యా కేవలం ఒక సమాచారం కాదు అది ఒక వ్యక్తిని సంస్కరించే శక్తి అని నినాదాన్ని 1848లో పూణేలో తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల కోసం పాఠశాల ప్రారంభించారు. పాఠశాలలకు అగ్రవర్ణాల వారు ఆమెపై బురద పేడ చల్లిన వెనక. అడుగు వేయని ఆమె ధైర్యం సామాజిక విప్లవానికి నాంది పలికింది. బాల్యవివాహాలను వ్యతిరేకరించడం వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడంలో ఆమె ముందున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెంటమల్ల సుకన్య, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక, ఐద్వా నాయకు రాళ్లు సువార్త, అరుణ , లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



**చింతపల్లి. జనవరి 3 మన సాక్షి, ..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద మహిళలకు అందించే ఇందిరమ్మ చీరలను సద్వినియోపరుచుకోవాలని నసర్లపల్లి గ్రామ సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నిరుపేద ప్రజల కోసం చేపట్టి ప్రతి ఒక్క అభివృద్ధి పథకాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం అన్నారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నక్క సంపూర్ణ, శివ, నల్ల అనూష యాదగిరి, మాజీ సర్పంచ్ రామావత్ మల్లికా కిషన్నాయక్,కొడిజాల శ్రీను,శ్రీరామదాసు భీష్మచారి,వలబోతు ఆదినారాయణ,షేక్ గౌస్, కాసిం నజీర్, అబ్బాస్, వి బి కే లు సునీత,అశ్విని, గ్రామ మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్రాంతి కి ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జనవరి 3 మనసాక్షి**

సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫి రెన్స్ హాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ,జాతీయ రహదారి అధికారులతో జిల్లా ఎస్పీ కే నరసింహతో కలిసి ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు హైదరాబాదు నుండి స్వగృహాలకు వెళ్లేందుకు అధిక మొత్తం లో వాహనాలను ఉపయోగిస్తారు కాబట్టి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల నుండి నల్లబండగూడెం వరకు యూ టర్న్ లను తాత్కాలికంగా మూసివేసి ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

సూర్యాపేట పట్టణంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్, అంజనీపురి కాలనీ, ఈనాడు కార్యాలయం, కోదాడ వై జంక్షన్, రామాపురం



క్రాస్ రోడ్ ల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ల వద్ద ట్రాఫిక్ ఆగకుండా ప్రత్యామ్నాయం రోడ్డు రెండు వాహనాలు సాఫీగా వెళ్లేలా వెడల్పు చేయాలని, ఖమ్మం కి వెళ్లే దగ్గర యూటర్న్ కాకుండా చక్కగా వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారీ అధికారులను ఆదేశించారు.

టేకుమట్ల, గుంపుల, తిరుమలగిరి, మునగాల, ఆకుపాముల, కోమరబండ క్రాస్ రోడ్, రామాపురం క్రాస్ రోడ్ యూ టర్న్ లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్లింకింగ్ లైటింగ్, రేడియం స్టిక్కర్, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని టేకుమట్ల నుండి రామాపురం క్రాస్ రోడ్ వద్దకు 24/7 అందుబాటులో ఉండేలా పెట్రోలింగ్ వెహికల్,అంబులెన్స్, ట్రోయింగ్ వెహికల్, క్రేన్, మెకానిక్ లు అందుబాటులో ఉంచుకోవాలని, భారీ వాహనాలు ట్రాఫిక్ ఉండే సమయంలో రహదారులపై వెళ్లకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియాను గుర్తించాలని జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. పండగ రద్దీ సమయంలో పరిశ్రమలకు చెందిన భారీ ఓహనాలు రోడ్డుపైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ రోడ్లను చూసుకోనేలా పరిశ్రమ యజమానులకు సూచించాలని ఆదేశించారు.

హోటల్స్, డాభాల వద్ద రోడ్లపై వాహనాలు నిల్వనీయకుండా హోటల్స్ డాభా యజమానులకు తెలియజేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పండగ ముందు నాలుగు రోజులు తర్వాత నాలుగు రోజులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు రాయిని గూడెం వద్ద యూటర్న్ మూసివేయడంతో

ఖమ్మం నుండి హైదరాబాదు వెళ్లే వాహనాలు చివ్వేంల నుండి గాని, ఐలాపురం నుండి గాని సూర్యాపేట పట్టణంలోకి వచ్చి హైదరాబాద్ వెళ్లాలని, అలాగే జనగాం, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు కుడకుడ రోడ్డు నుండి ఐలాపురం మీదుగా బాలెంల వద్ద జనగాం రోడ్డులోకి ప్రవేశించాలని సూచించారు.

సోమవారం సాయంత్రం లోపు జాతీయ రహదారులపై అన్ని భద్రతా నియమాలు పాటిస్తూ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్, లింకింగ్ లైట్స్, లైటింగ్, ప్రత్యామ్నాయ రోడ్లు, రోడ్లకు మరమ్మత్తులు లాంటివి ఏర్పాట్లు చేయాలని మంగళవారం రోజు మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పర్యవేక్షించి ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిలపై ట్రాఫిక్ అధికంగా ఉంటుంది కాబట్టి గుంటూరు వెళ్లే వాహనాలు నార్కెట్ పల్లి నుండి నల్గొండ, మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని, రాజమండ్రి కి వెళ్లే వాహనాలు నకిరికల్లు, అర్వపల్లి మీదుగా ఖమ్మం రహదారిలోకి అలాగే రాయనిగూడెం వద్ద ఖమ్మం బైపాస్ లోకి వెళ్లాలని సూచించారు.

ముఖ్యమైన జంక్షన్ ల వద్ద 24 గంటల పాటు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందని, ఖమ్మం బైపాస్ రోడ్డు వెళ్లే దగ్గర విజయవాడ వాహనాలలు యూ టర్న్ కాకుండా తాత్కాలికంగా చక్కగా రహదారి ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కంట్రోల్ చేయడం జరుగుతుందని జాతీయ రహదారులపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్డీఓ వేణు మాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, జాతీయ రహదారి అధికారి శ్రవణ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజానికి వెలుగులను చూపిన ధీరవనిత సావిత్రి బాయి పూలె

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జనవరి 3 మనసాక్షి**

సమాజంలో ఉన్న విషమ పరిస్థితుల నుంచి ప్రపంచానికి వెలుగులను చూపించిన ధీరవనిత సావిత్రి బాయి పూలె అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశం మందిరంలో సావిత్రిబాయి పూలే 195వ జన్మదినోత్సవ సందర్భంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు చదువుకోవటం ద్వారా నేడు ఆటలలో రాణించటం తో పాటు,ప్రభుత్వ ఉద్యోగులుగా,ఐ ఏ ఎస్, ఐ పి ఎస్ లుగా అవ్వటంతో పాటు అంతరిక్షంలోకి వెళ్లేలా తయారయ్యారని సమాజంలో పెను మార్పులు సృష్టించేలా నేడు



మహిళలు ఉన్నత స్థానాలకి ఎదిగి మహిళా సాధికారత వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు.

సావిత్రిబాయి పూలే నాటి సామాజిక పరిస్థితులను అధిగమించి మహిళలకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి చదువు నేర్పించి ఎందరో మహిళలను ఉన్నత స్థానాలకు చేర్చిందని నేను కూడా సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే నందు డిగ్రీ విద్యను అభ్యసించానని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ మహిళలకు ఓపిక,సహనం ఎక్కువగా ఉంటుందని మహిళలు అని రంగాల్లో రాణిస్తూ సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో ప్రయాణిస్తూ విద్యార్థులు సరైన మార్గంలో క్రమశిక్షణతో ప్రవర్తించేలా సమాజంలో మార్పులు తెచ్చేలా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలుసుకొని ఆమెను అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

**మహిళా ఉపాధ్యాయులకు సన్మానం:**

అనంతరం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రతిభ చూపెట్టిన జడ్.పి.హెచ్.ఎస్ ఏనుబాముల ఉపాధ్యాయురాలు పి ఝాన్సీ, జెడ్పిహెచ్ఎస్ చివ్వేంల ఉపాధ్యాయురాలు జే రమణ, పాలే అన్నారం ఎం పి పి ఎస్ ఉపాధ్యాయురాలు కవిత, మఠంపల్లి ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయురాలు రాధమ్మ, జడ్పీహెచ్ఎస్ తెల్లబెల్లి ఉపాధ్యాయురాలు పద్మావతి, జడ్.పి.హెచ్.ఎస్ కోదాడ ఉపాధ్యాయురాలు పద్మావతి, ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు వెంకటరమణ, కేజీబీవీ పెన్పహాడ్ ఆసియా జబీన్, కేజీబీవీ నూతనకల్ ఉపాధ్యాయురాలు హారిక, టీజీ ఎంఎస్ గడ్డిపల్లి శాంతి ప్రియలను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి డి ఎస్ పి ప్రసన్న కుమార్,డీఈవో అశోక్ బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహారావు డిటిడిఓ శంకర్ జి సి డి ఓ పూలన్,ఏ ఓ సుదర్శన్ రెడ్డి,సంఘ నాయకులు బంటు కృష్ణ, టీ హుస్సేన్, సిహెచ్ నరసింహ,యన్ వెంకట్, సత్యనారాయణ, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర నకిలీ బంగారం దొంగల ముఠా అరెస్ట్

**1.5 లక్షల నగదు, అర కేజీ నకిలీ బంగారం స్వాధీనం డి.ఎస్.పి. శ్రీ కె. శివరాం రెడ్డి.**

**నల్లగొండ.జనవరి 3, మన సాక్షి.**

గత నెల 16వ తేదీ న నల్గొండ వన్ టౌన్ పట్టణ పరిధిలోని, నెహ్రూ గంజ్ ప్రాంతంలోని వినాయక కిరాణా షాపు వద్దకు ఇద్దరు వ్యక్తులు కిరాణా సామాను తీసుకొని, షాప్ యజమానితో పరిచయం చేసుకొని, మాటలు కలిపి పాత బంగారం తక్కువ ధరకు 15 లక్షల విలువైన బంగారం కేవలం 5 లక్షలకు ఇస్తామని నమ్మించి, బ్యాంకు వద్దకు తీసుకెళ్లి 5 లక్షల రూపాయలు డ్రా చేయించి మోసం చేసి నకిలీ బంగారం అంటగట్టిన విషయంలో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టడం జరిగిందని డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇట్టి కేసులో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశానుసారం, డీఎస్పీ




శివరాం రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్,సీసీఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి తేదీ ఈనెల రెండవ తేదీ శుక్రవారం రోజు ప్రకాశం బజార్ లో నమ్మదగిన సమాచారం మేరకు నిందితులనుపట్టుబడి చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

రమేశ్ కుమార్, రాంసిన్ గ్రామము,
భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్
పురన్ కుమార్ (పరారీలో ఉన్నాడు)
రాజా రామ్,నివాసము లెదర్ మేర్ గ్రామము, భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్. మహేంద్ర కుమార్ తండ్రి రమేశ్ కుమార్,రాంసిన్ గ్రామము, భీల్మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, మన రామ్ నివాసము బాసడా దంజీ గ్రామము, జసంపుర తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్.
సురేశ్ కుమార్ రాంసేన్ గ్రామము, బీన్ మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్
పేరు పేరు దేవా రామ్ ,నివాసము బాసడ ధంజి గ్రామము, బీన్ మాల్ తాలుక్, జాలుర్ జిల్లా, రాజస్తాన్ స్టేట్ ఇట్టి నేరస్తులు

గత నెల రోజుల క్రితం నల్గొండ పట్టణం లో ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం పేరుతో కతాలగూడెం శివారులో గుడిసెలు వేసుకొని వారి కుటుంబ సభ్యులతో ఉంటూ, అమాయక ప్రజలను నకిలీ బంగారం పేరుతో మాయమాటలు చెప్పి డబ్బులు సంపాదించాలనే పథకం వేసి నెహ్రూగంజ్ లోని వినాయక షాప్ యజమానిని బురిడి కొట్టించి 5 లక్షలు కాజేసి తప్పించుకొని తిరుగుతుండగా, నిన్న అనగా శుక్రవారం రోజు పట్టుబడి చేయగా వారు చేసిన నేరం ఒప్పుకోగా, వారి వద్ద నుండి 1.5 లక్షల నగదు, 5 సెల్ ఫోన్ లు, అర కేజీ నకిలీ బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ తెలిపారు వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు.ఇట్టి కేసులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డిఎస్పీ శివరాం రెడ్డి,
వన్ టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, వన్ టౌన్ ఎస్సైలు లచ్చి రెడ్డి, వెంకట నారాయణ, సిబ్బంది విష్ణు, రబ్బానీ, అంజయ్య, సిసిఎస్ సిబ్బంది వహీద్, దస్తగిరి, మహేశ్, నాగరాణి తదితరులను అభినందించారు.ప్రస్తుత కాలంలో కొందరు అపరిచిత వ్యక్తులు మరియు కేటుగాళ్ళు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని "నకిలీ బంగారం" పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని, లక్షల రూపాయలు కాజేస్తున్నారని ఇటువంటి మోసాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నల్గొండ పోలీస్ శాఖ వారి ద్వారా ప్రజలను హెచ్చరించారు.


# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- **వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్టును పరిశీలించుకోవాలి**
- **తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ శ్రీరామరక్ష**
- **తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్దార్థ**

**మిర్యాలగూడ, జనవరి 03, మన సాక్షి:**




మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థులు సత్తా చాటాలని టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ క్యాడర్ అత్యంత బలంగా ఉన్నదన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. శనివారం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్టును పరిశీలించుకోవాలని సూచించారు.



వార్డు ఇంచార్జీలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈనెల 5లోపు అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా తెలపాలని కోరారు. ప్రతీ వార్డులో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మిస్సయిన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకొని సంబంధిత అధికారులకు తక్షణమే ఫిర్యాదు చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే దిశగా నేతలు, కార్యకర్త క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ మేరకు గులాబీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఎండి మగ్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, మాజీద్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు న్యాయవాది హమీద్ షేక్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధూళిపాల కళావతి, షహనాజ్ బేగం, పలారపు సత్యనారాయణ, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బల్లెం అయోధ్య, సాధినేని శ్రీనివాసరావు, షోయబ్, కంచి సత్యనారాయణ, పశ్యా శ్రీనివాస్ రెడ్డి, ఎర్రమళ్ళ దినేష్, సందేశి అంజన్ రాజు, గుడిసె దుర్గాప్రసాద్, సూర్య వెంకటేశ్వర్లు, బంటు నాగయ్య, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, గయాజ్, యూనుస్, ఐల వెంకన్న, ఆసీమ్, నేరెళ్ల శివ, తిరందాసు విష్ణు,చిరుమామిళ్ల వేణుగోపాల రావు, నూనె రవికుమార్, అశోక్ రెడ్డి, కిరణ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం, దోనేటి సైదులు, షేక్ మస్తాన్, యాదగిరి, లింగంపల్లి చిరంజీవి, అన్నపర్తి గంగాధర్, మన్నెం శ్రీనివాసరెడ్డి, మామిడాల ఉపేందర్, షేక్ ఫయాజ్, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, స్వర్ణలత, జంజిరాల నాగరాజు, దైదా వెంకటేష్, గంగుల బిక్షం, ముబీన్, రియాజ్, డైమండ్ చిన్న, ఇస్మాయిల్, నందకిషోర్, నాగరాజు, రెడబోతు సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, రమావత్ బిమ్లా నాయక్, రమావాత్ చంటి నాయక్, ఐలేని రామకృష్ణ, నరేష్, మాలోతు శ్రీను నాయక్, దిరావత్ సీతారాములు, విజయేందర్ రెడ్డి, గంట శ్రావణ్ రెడ్డి, సిరసనగండ్ల ఈశ్వర చారి, రేపాల అనంతరెడ్డి, బూర సైదులు, పందిరి వేణు, వెంకట్, కొమ్మన పట్టాభిరామ్,జహంగీర్, ఖలీల్, కనకయ్య, కోల రామస్వామి, అశోక్ కోడిరెక్క శ్రీధర్ రెడ్డి, బంటు దుర్గయ్య, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి.

**కేతేపల్లి జనవరి 03 మనసాక్షి.**




కేతేపల్లి మండలానికి చెందిన సిపిఐ ఎం. ప్రజా సంఘాల నాయకుల అరెస్టు చేయడం అక్రమమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. పోలీసులు తమ అక్రమ అరెస్టు చేయడం పట్ల ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 6 గంటలకు ఎటువంటి హెచ్చరికలు చేయకుండా తమను అరెస్టు చేయటం ప్రభుత్వానికి తగదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, సిఐటియు నాయకులు లకపాక రాజు, మండల కార్యదర్శి చౌగోని . నాగయ్య, ఆటో యూనియన్ నాయకులు బండమీది అంజయ్య, రైతు సంఘం నాయకులు దువ్వని వెంకన్న, తదితరులను పోలీసులు అరెస్టు చేసినారు.

## విద్యుత్ సమస్య పరిష్కారానికై సర్పంచ్ కృషి



**చింతపల్లి. జనవరి 3 మన సాక్షి..**

చింతపల్లి మండల పరిధిలోని గోడ కొండ గ్రామంలో పలు వార్డులలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యపై గ్రామ ప్రజలు స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ వెంకటయ్య విద్యుత్ ఏఈ మురళీకృష్ణను గొడవ కొండ్ల కు పిలిపించి గ్రామంలోని విద్యుత్ సమస్యను వారికి చూపించారు. వెంటనే స్పందించిన అధికారి మురళి కృష్ణ విద్యుత్ లైన్ మెన్లను పిలిపించి గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని విద్యుత్ లైన్ మెన్ లకు సూచించారు. ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ గోడలు లేదా ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని అధికారికి సూచించారు. నో ఓల్డ్ ఏజ్ ఉన్న వాడలలో నూతన ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని ఏ ఈ ని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుగ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## సల్కునూరు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..!

**- సర్పంచ్ నారబోయిన సతీష్ గౌడ్**



**వేములపల్లి, జనవరి 03,మన సాక్షి:**

పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,సల్కునూరు గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నారబోయిన సతీష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామంలోని డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తానని, ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. గతంలో పనిచేసిన వారికి భిన్నంగా సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచమల్ల సైదులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య , పాలకవర్గం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు విద్యార్థుల ఎంపిక

**నల్లగొండ, జనవరి 03, మన సాక్షి:**



జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో అత్యతమ ప్రదర్శనగా ఎంపికై రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు త్రిపురారం ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు ఎంపికయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. శనివారం త్రిపురారంలో మాట్లాడుతూ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినిలు సాయి వర్ష,తేజస్వినిలు తయారు చేసిన గాలిని శు ద్ధి చేసే యంత్రం, కృతిమ జీవ శాస్త్రం అనే ప్రదర్శనలు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రదర్శనలు తయారు చేసిన విద్యార్థినిలు జిల్లా స్థాయి అధికారులతో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి బహుమతులు అందించారని తెలిపారు.ప్రదర్శన తయారీకి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు సైదా నాయక్,పద్మ,జానకమ్మలను అభినందించారు.

## సావిత్రిబాయి స్ఫూర్తి ప్రతి విద్యార్థిని అందుకోవాలి

**నల్లగొండ, జనవరి 03, మన సాక్షి:**



భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాల మహిళా సాధికారికత విభాగం, ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. స్త్రీ విద్య కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. చదువుకోవడమే నేరంగా పరిగణించే రోజుల్లో, ఎన్నో అవమానాలను భరిస్తూ ఆమె విద్యావంతురాలై, వేల మందికి విద్యాదానం చేశారని గుర్తుచేశారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి ఆమె వేసిన పునాదులే కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్, డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి డా. మునిస్వామి, అక్కడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ డా. జి. భాగ్యలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటయ్య లతో కలిసి మహిళా అధ్యాపకురాళ్ళను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల నుండి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన డా. పి. రవికుమార్, డా. జ్యోత్స్న, డా. వై వి ఆర్ ప్రసన్నకుమార్, డా. మునిస్వామి, డా. భట్టు కిరీటం, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి లను కూడా ఘనగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో సావిత్రి పూలే జయంతి

**ఆర్మూర్,జనవరి,03,మన సాక్షి**



ఆర్మూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షుడు అంగరి ప్రదీప్ ఆధ్యతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఇరవత్రి రాజశేఖర్‌కు స్వాగతించారు. సావిత్రిబాయి పూలే జీవితం, త్యాగాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఇరవత్రి రాజశేఖర్ పిలుపునిచ్చారు. చదువులో రాణించి ఉన్నత స్థానాలకి వెళ్లాలని సూచించారు. మహిళా విద్య విప్లవ ప్రతీక సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన సామాజిక సంస్కర్త, మహిళా వైతాళికురాలు. స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్ఞానవనిత, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లిగా పేరుగాంచారు. ఆమె స్ఫూర్తితో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. సీనియర్ దళిత బహుజన నాయకులు కొక్కెర భూమన్న, ఆర్గుల్ సురేశ్, షెట్పల్లి నారాయణ, గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రకటించడాన్ని గొప్ప శుభపరిణామంగా పేర్కొన్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మైలారం బాలు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పూర్తిగా చేర్చాలని ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని దళిత బహుజన సంఘాల నాయకులు పింజ సుదర్శన్, పులి గంగాధర్, పింజ పెద్ద భోజన్న, లింగన్న తెలిపారు. "మనకు అక్షరాలు నేర్పింది సావిత్రిబాయి పూలే కాబట్టి, ఆమె పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఒక్కరూ జరుపుకోవాలి. ఆమె ఆశయాలు, ఆలోచనా విధానాన్ని కొనసాగిద్దాం" అని దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు చిటుమాల నగేష్, హేమంత్, ఇందరపు రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంటం మురళీధర్, పూర్ణ, రచర్ల సాయిరాం, రొడ్డ సాయన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

**మిర్యాలగూడ, జనవరి 03, మన సాక్షి:**



పట్టణంలోని చైతన్య నగర్ లో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా సంఘం మహిళలు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా టూ టౌన్ కార్యదర్శి పాదూరి గోవర్ధని మాట్లాడుతూ..నేటి మహిళా సమాజం యువత సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకు రాళ్లు యాదమ్మ, హేమలత, శ్వేత,నిర్మల,బుజ్జమ్మ, ఎల్లమ్మ, లావణ్య, జ్యోతి,శైలజ ఐద్వా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి దిశా,నిర్దేశం సావిత్రీబాయి పూలే..!




**మిర్యాలగూడ, జనవరి 03, మన సాక్షి:**

మహిళా లోకానికి సామాజిక విప్లవకారిణి సావిత్రీ బాయి పూలే దిశా, నిర్దేశం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ఆమె చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళా అభ్యుదయంతో సమాజానికి మేలు అని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సావిత్రీబాబు పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ హైకోర్టు న్యాయవాది హమీద్ షేక్, షోయబ్,ఎండీ మగ్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, మాజీద్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధూళిపాల కళావతి, షహనాజ్ బేగం, పలారపు సత్యనారాయణ, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బల్లెం అయోధ్య, సాధినేని శ్రీనివాసరావు, కంచి సత్య నారాయణ, పశ్యా శ్రీనివాస్ రెడ్డి, ఎర్రమళ్ళ దినేష్, సందేశి అంజన్ రాజు, గుడిసె దుర్గాప్రసాద్, సూర్య వెంకటేశ్వర్లు, బంటు నాగయ్య, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, గయాజ్, యూనుస్, ఐల వెంకన్న, ఆసీమ్, నేరెళ్ల శివ, తిరందాసు విష్ణు, చిరుమామిళ్ల వేణుగోపాల రావు, నూనె రవికుమార్, అశోక్ రెడ్డి, కిరణ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం, దోనేటి సైదులు, షేక్ మస్తాన్, యాదగిరి, లింగంపల్లి చిరంజీవి, అన్నపర్తి గంగాధర్, మన్నెం శ్రీనివాసరెడ్డి, మామిడాల ఉపేందర్, షేక్ ఫయాజ్, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, స్వర్ణలత, జంజిరాల నాగరాజు, దైదా వెంకటేష్, గంగుల బిక్షం, ముబీన్, రియాజ్,డైమండ్ చిన్న, ఇస్మాయిల్, నందకిషోర్, నాగరాజు, రెడబోతు సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, రమావత్ బిమ్లా నాయక్, రమావాత్ చంటి నాయక్, ఐలేని రామకృష్ణ, నరేష్, మాలోతు శ్రీను నాయక్, దిరావత్ సీతారాములు, విజయేందర్ రెడ్డి, గంట శ్రావణ్ రెడ్డి, సిరసనగండ్ల ఈశ్వర చారి, రేపాల అనంతరెడ్డి, బూర సైదులు, పందిరి వేణు, వెంకట్, కొమ్మన పట్టాభిరామ్, జహంగీర్, ఖలీల్, కనకయ్య, కోల రామస్వామి, అశోక్ కోడిరెక్క, శ్రీధర్ రెడ్డి, బంటు దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచ గుర్తింపు.

**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ.**

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి :-**



నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, మరింత నైపుణ్యంతో తక్కువ సమయంలో ఎక్కువ చీరలను నేసి వ్యాపారం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ అన్నారు.
నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నారాయణపేట చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం లో భాగంగా 72 మంది చేనేత కార్మికులకు మగ్గలు, చేనేత అధునాతన యంత్రాలు, పరికరాలు జక్కర్డ్స్, ఫ్రేమ్ లూన్, వైడింగ్ మిషన్, ఫిర్కం డబ్బా,ఫిట్ లను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూనారాయణపేట లో నేసిన చేనేత చీరలకు మహారాష్ట్రలో డిమాండ్ ఎక్కువగా ఉందనీ,ఎక్కువ ఆదాయం పెంచుకోవాలన్నారు.
తొందరగా స్కీమ్ అమలు చేస్తే మరో విడత తొందరగా మంజూరు అవుతుందనీ, లబ్ధిదారులు 10శాతం వాటా చెల్లిస్తే మిగతా 90శాతం వాటా కేంద్రం అందిస్తుందని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు, చేనేత కార్మికులకు చేనేత పథకాల పైన నేతన్నలకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఉన్న అనుమానాలు, అపోహలను అధికారులు తొలగించాలన్నారు. ఇప్పటివరకు మూడు విడతలు పూర్తి కావాలి.. కానీ మొదటి విడతలోనే ఉన్నామని అంటే మనం ఎంత నష్టపోతున్నామో అర్థం చేసుకోవాలనీ ఆమె సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వర్క్ షెడ్లు కూడా వస్తాయనీ, వర్క్ షెడ్ అనేది హౌసింగ్ స్కీమ్ లో భాగం అన్నారు. ఎంతమంది కి వర్క్ షెడ్లు అవసరమో అధికారులు గుర్తించి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. చేనేత కార్మికులకు పని ఒత్తిడి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. యంత్రాల ఉపయోగంతో శారీరక శ్రమ తగ్గుతుందనీ చెప్పారు. నారాయణపేట చేనేత చీరలు మంచి క్వాలిటీ తో ఉత్పత్తి అవుతున్నాయనీ ఎగుమతి చేయగలిగితే నేతన్నలు లాభం పొందుతారని తెలిపారు.
నారాయణపేట చీరలకు మంచి డిజైన్ జోడిస్తే మరింత డిమాండ్ పెరుగుతుందనీ పేర్కొన్నారు. చేనేత అనేది గొప్ప కళా దీంతో నారాయణపేట ను మరింత గుర్తింపు తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందాం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు, సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, హెచ్ యు డబ్ల్యు సి ఎస్ కోటకొండ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, చిన్న జట్రం చేనేత అధ్యక్షుడు ఆంజనేయులు,గాంధీ నగర్ సొసైటీ అధ్యక్షుడు బత్తుల సతీష్, క్లస్టర్ అధ్యక్షులు శ్రీనివాస్, నవిలే విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన.

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనకుసాక్షి :-**



రెండు రోజులపాటు నారాయణపేట జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమము నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ప్రతీక జైన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడు విభాగాల నుండి జూనియర్ సీనియర్ స్థాయిలో నూట నలభై ఏడు ప్రదర్శనలు రావడం జరిగింది. ప్రతి విభాగం నుండి ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చినవారు ఈనెల 7, 8, 9 న కామారెడ్డి పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు వెళ్తారని జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు పాల్గొని గెలుపొందిన వారికి షీల్డ్ లో సర్టిఫికెట్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అతి తక్కువ సమయంలో 147 ప్రదర్శనలను అందించడంతోపాటు ఇన్స్పైర్ విభాగంలో 19 ప్రదర్శనలను తీసుకొని రావడము చాలా ఆనందించదగ్గ విషయమని వారికి మరి కొంత సమయం ఉంటే 200 వరకు ఎగ్జిబిట్స్ వచ్చి ఉండేవని ఆయన అన్నారు నేడు తమ ప్రదర్శన ఓడిపోయిందని బాధపడరాదని మీరందరు కూడా థామస్ ఎడిషన్ ను ఆదర్శంగా తీసుకోవాలని తాను బల్బు కనుగొనడానికి వేలసార్లు ప్రయత్నించి తర్వాత విజయం సాధించారని,మీకు ముమ్ముందు ఇంకా అవకాశాలు చాలా వస్తాయని నిరాశ చెందకండి అని తెలిపారు, నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఈ కార్యక్రమం జరగడం కాలుష్యానికి దూరంగా మంచి గ్రామీణ వాతావరణంలో జరగడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు, వైజ్ఞానిక ప్రదర్శన
ప్రారంభించిన సమయంలో కలెక్టర్ ప్రతీక్ జైన్ మీ ప్రదర్శనలను తిలకించి ప్రశంసించారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అందరి సహకారం ఉందని అందులో వ్యాయమ ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండల విద్యాధికారులు,జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు సిబ్బంది జాజాపూర్ గ్రామ పెద్దలు అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి:-**




జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ కూడలిలో వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బోధిశ్రీ, ఏ ఎం వి ఐ సాయి తేజ రెడ్డి ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు లతో కలిసి అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా వాహనదారులకు రహదారి భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రక్షణ, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.
హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి గులాబీ పూలు అందజేసి సత్కరించి వారిని ప్రోత్సహించారు. వాహనదారుల్లో సానుకూల స్పందనను వచ్చింది.
రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలంటూ వాహనదారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరిగి, ప్రమాదాలు తగ్గే దిశగా సహకారం అందుతుందని ఎస్సై తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,**

**పెద్దపల్లి, ధర్మారం,జనవరి - 03: మన సాక్షి,**



గ్రామ పంచాయతీ నిధులు పన్ను దుర్వినియోగం చేసినందుకు సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్.టి.ఓ లో దాఖలు చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు.
పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ పై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజులలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అంశంపై సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వసూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించారని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు.
పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్ని తిరస్కరించి మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వాడుకున్నట్లు తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

**వెల్దండ జనవరి 03 మన సాక్షి:**



వెల్దండ మండలంలో శనివారం మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా బస్నమోనిశ్రీను ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన బండోని పల్లి ఉప సర్పంచ్ అల్వాల్ యాదవ్ లను మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, ఎండి హమీద్ , కృష్ణ ముదిరాజ్,మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి ఫూలే జయంతి

**ఖమ్మం,జనవరి 03.మన సాక్షి:-**



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రం లో రెండు కేంద్రాల్లో ఎస్%డ%బిజినార్ మరియు మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రి భాయ్ పూలే గారికి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన నివాళి సభలో ఎస్ ఆర్ అండ్ బిజినార్ కాలేజ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్,జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ( ఎమ్మెస్),ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బానోత్ రెడ్డి, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, జార్జిరెడ్డి పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల కో కన్వీనర్ మహంకాళి రాణి లు

మాట్లాడుతూ భారతావని చరిత్రలో సావిత్రి భాయి పూలే దంపతుల పోరాటం అజరామరం అని అన్నారు. అన్ని వర్గాలకు విద్యా అందించడానికి వారు నాటి ఆధిపత్య సమాజం పై అక్షర యుద్ధం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా నాయకులు కృష్ణవేణి, రాము, ప్రవళిక, సమీరా, లక్ష్మీ ప్రసన్న, వేణు, రమేష్, సంధ్య, హెచ్చి,తదితరులు నాయకత్వం వహించారు.

# సావిత్రీ బాయి పూలే జీవితం ఆదర్శ

**ధర్మారం,జనవరి, 3:మన సాక్షి,**



ధర్మారం మండలం లోని పత్తిపాక గ్రామంలో ఈరోజు బారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని వారు చూపిన బాటలో పయనిద్దామని ధర్మారం మండలం పత్తిపాక గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ అన్నారు. శనివారం రోజున మధ్యాహ్నం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 1848లో తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పూణేలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించినప్పుడు ఆమె భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మారిందని, ఆమె దళితులు, నిమ్న కులాల మహిళలు మరియు అంటరాని బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించిందన్నారు. పాఠశాలలో విద్యావాలంటీర్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న చెక్కపల్లి అరుణశ్రీ ని మరియు గత వేసవికాలంలో విద్యావాలంటీర్ గా సమ్మర్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించిన రెచవేణి అలేఖ్యను శాలువతో సన్మానించుట జరిగింది.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు సిరిపురం సునిల్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,పురోహితులు విజయగిరి బ్రహ్మచారి, పాఠశాల సిబ్బంది ఎదుల్ల అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా... కేసు నమోదు

**కోటగిరి, జనవరి 3, మన సాక్షి**



: పోతంగల్ మండలం కోడిచర్ల మంజీరా నది నుండి అనుమతితో ఇసుకను నింపుకొని వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా నడపగ అదుపుతప్పి కోటగిరి మండలం రాంపూర్ రోడ్ లో బోల్తా పడిందని దరఖాస్తు రాగ ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు.ఉదయం పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామ శివారులోని మంజీరా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నెంబర్ లేని రెండు అశోక్ లేలాండ్ వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సవిత్రిభాయి పూలే 195వ జయంతి


**చిన్న గూడూరు జనవరి 03 మన సాక్షి**



చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే 195 వజయంతి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి సోమన్న అద్యక్షున నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ ఛైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,చిన్నగుడురు గ్రామ సర్పంచి బత్యెం రమేష్,సినియార్ రీపోటర్ జంపాల చక్రధర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుధ గాని నాగేష్ ఉప సర్పంచ్ గాడి పెళ్లి జివన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోలేపాక వెంకన్న,కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు జినక శేఖర్,జంపన్న, జక్కుల మురిళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,దాసారి శ్రీనివాస్, అనిల్,గంగర బోయిన శ్రీనివాస్,గంగదరి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు..

# రెండవ రోజు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**గోదావరిఖని జనవరి 3 మన సాక్షి**



రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 4, 5, 28,29,30 డివిజన్లలో రెండవ రోజు శనివారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గోదావరి పుష్కర ఘాట్ , గంగా నగర్ ఫ్లై ఓవర్ , భీమయ్య కాలనీ , పవర్ హౌస్ కాలనీ , పాముల పేట , హౌజింగ్ బోర్డు కాలనీ ,లింగాపూర్ , ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువల్లో పూడిక తీసి తరలించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) . రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ , ఆర్ పి లు పాల్గొన్నారు. ఆదివారం 1, 6, 7, 8, 24, 31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే

**చింతపల్లి. జనవరి 3 మనసాక్షి..**



సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి న త్యాగశీలి సావిత్రిబాయి పూలే అని చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అన్నారు శనివారం గడియ గౌరారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె మహిళా విద్య కోసం చేసిన కృషి ఆమోగనీయమన్నారు ..ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన గొప్ప ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే అని వారన్నారు..స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు.కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అన్నారు.సావిత్రి భాయ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్క మహిళా ఉపాధ్యాయినిలు కృషి చేయాలన్నారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి భాయ్,తన భర్తతో కలసి1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిం దన్నారు.కుల వ్యవస్థకు ,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల,అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని గుర్తు చేశారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని కొనియాడారు.ఆమె ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పాటు పడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను పూలమాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని కావ్య శ్రీ సావిత్రిబాయి పూలే వేషాధారణతో ఎంతగానో ఆకట్టుకొని సావిత్రిబాయి పూ లే ను మైమరిపించింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు వాణికుమారి,, హేమ సుమలత, అన్నపూర్ణ రూపా దేవి, సీనియర్ ఉపాధ్యాయులు టి వెంకటేశం, కే కృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లునిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి



రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని జనవరి 3 మన సాక్షి**

రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ఆయన నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రస్తావించారు. గోదావరి నది పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టామని... అయితే ప్రతిసారి గోదావరి వచ్చే సమయంలో ఈ నిర్మాణాలు నది వరద నీటితో నిండుకుంటున్నాయని పేర్కొన్నారు. అలా కాకుండా ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందిస్తామని పేర్కొన్నారు. వైయస్సార్ సర్కారు హయాంలోనే సుమారు 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరిశీలించి ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గోదావరిఖని టౌన్ జనవరి 3 మన సాక్షి**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి ని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, అభిషేక్, చైత్ర, ప్రహర్షిని తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు కలిసిన సర్పంచ్

**ఆర్మూర్,జనవరి:03,మన సాక్షి**



ఆలూర్ మండలం గగుపల్లి గ్రామ సర్పంచ్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

**వెల్దండ జనవరి 03 మన సాక్షి:**



వెల్దండ మండలం ఉబ్బల్ల గట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని రావిచెట్టు బావి తండాకు చెందిన రాత్లావత్ దాని బాయి శనివారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ కమ్మగొని వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది. అనంతరం.. కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా.. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ రూ. 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సూర్య కుమార్, శివ లాల్ నాయక్, పాపా బాయి నాయక్, రాజు నాయక్, సాయి కుమార్ నాయక్, ఎన్టీఆర్ నాయక్, రవీందర్ నాయక్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కి వినతి

**ఆమనగల్లు,జనవరి 03 మన సాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీ లొని 11వ వార్డు లొ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్ల నిర్మాణానికి ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఖలీల్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీమ్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్,సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, మహమ్మద్ రఫీ,వలి,డేవిడ్ పాస్టర్,చంద్రశేఖర్,యాదయ్య మల్లేష్ ,చారి,వెంకటేష్,లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఆమనగల్లు,జనవరి 03 మనసాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జంగారెడ్డి పల్లి గ్రామంలో శనివారము టీయుఎఫ్ఐడీసీ నిధులు రూ. 25 లక్షలతో 220 మీటర్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఖాదర్ ఖాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రి,దుడ్డు సాయిలు, జంతుక శ్రీశైలం,జంగయ్య, దుడ్డు మల్లేష్,జంతుక యాదయ్య, మున్సిపల్ సిబ్బంది,లు పాల్గొన్నారు.

# వెల్దండలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**వెల్దండ జనవరి 03 మన సాక్షి**



:దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పాఠశాల నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి, సంఘసంస్కర్త అయిన సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశంలో విద్య విప్లవ క్రాంతి, సావిత్రిబాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ విద్యకి , స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణమని, కుల మతాల పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురైన నిన్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్, లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ జోగు లింగమయ్య, తాండ్ర వెంకటయ్య, మంగళగిరి సత్యం, నాగేష్, దూళ్ళ పెద్దయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పకాడి .రామాంజనేయులు, నక్కెర కంటి శేఖర్ మరియు పలువురు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహాపూజ.

మారుమోగిన అయ్యప్ప స్వామి నామస్మరణ.

**నారాయణపేట టౌన్ జనవరి 03 మనసాక్షి:-**



జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్ శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం దగ్గర శభరి పీఠం సన్నిధానం గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 34వ మహా పడిపూజా కన్నుల పండుగా3గంటల పాటు భక్త జన సందోహం మధ్య భజన సంకిర్తనలతో శరణఘోషలతో ఘనంగా కొనసాగింది. ఈసందర్భంగా గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్యం స్వామి విగ్రహలతో కలశం పాటు 18మెట్లకుపూజలు నిర్వహించి అయ్యాప్ప స్వామి ఉత్సవ మూర్తి విగ్రహానికి చందన కుంకుమ భస్మా జల ఫల పుష్పాభిషేకం మహా పంచామృతభిషేకం కనకాభిషేకం 18 మెట్లపై కర్పూరం వెలగించి తుల్లి ఆటలతో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. 18సంవత్సరాలు మాలదారణం చేసిన గురుస్వాము లకు ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఉదయం బారం బావి శివాలయం నుండి కలశం రాఘవేంద్రా చారి, పూర్ణం అశోక్, పుష్కలం మణి ఎత్తుకొని మేళా తాళలతో పట్టణ పుర వీదుల గుండా బసవేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. స్వాములకు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోగురుస్వాములు మనోహర్ గౌడ్, గందె చంద్రకాంత్, అప్పి, కాకర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్, బొంబాయ్ బాలాజీ, శంకర్ రెడ్డి, కిషోర్ గౌడ్ బాబు నర్సింహులు గౌడ్ శ్రీనివాస్ బట్టి తిప్పన్న కన్నయ్యలతోపాటు ఉట్కూరు, మద్దూర్, కర్ణాటక సైదాపూర్, గుర్మిట్కాల్ పరిసర ప్రాంత స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సావిత్రిబాయి 195 జయంతి వేడుకలు

**ఖమ్మం, జనవరి 03.మనసాక్షి:-**



ఖమ్మం,టేకులపల్లి గురుకుల మహిళా హాస్టల్ నందు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించినారు. తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోట లోకేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాల విజయ కుమారి , ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , కమిటీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజు , కమిటీ కార్యదర్శి కొల్లి వర్మ , ట్రెజరర్ దర్శి కిరణ్ , ఈసీ మెంబర్స్ త%ూ%గిరాల నరసింహారావు , చాందు , మధులత , టేకులపల్లి స్కూల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు పౌలు , ఉపేందర్ , ప్రసాద్ , రవి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు

**ఆర్మూర్,జనవరి:03,మన సాక్షి**




రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా ఆర్మూర్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్మూర్ టౌన్ సీఐ సత్యనారాయణ, ఆర్మూర్ ఎంవీఐ రాహుల్, ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి, పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణతో పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను మరువలేను

### త్రిపాఠికి ఘనంగా వీడ్కోలు

**నల్లగొండ, జనవరి 3,మన సాక్షి**



నల్గొండ జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన 14 నెలల కాలం మర్చిపోలేనిదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలలో జిల్లా అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు.
నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలలో అధికారులందరూ సహకారం అందించాలని కోరారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని జ్ఞాపికలు,శాలువాలు,పూల మాలలతో ఘనంగా సత్కరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ లు అశోక్ రెడ్డి ,రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా ,మండల అధికారులు ,తదితరులు హాజరయ్యారు

## వాహనదారులను అవగాహన

**దేవరకొండ డిఎస్పి నారాయణరెడ్డి**

**చింతపల్లి. జనవరి 3 మనసాక్షి..**




ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేయబడతాయని దేవరకొండ డీఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని గొడవకొండ్ల వెంకటేశ్వర్ నగర్ కృష్ణ రిజర్వాయర్ ఎదురుగా తనిఖీలు చేపట్టి హెల్మెట్ లేని వాహనదారులను ఆపి వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తరుణంలో తమ విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు తలకు గాయాలు కాకుండా హెల్మెట్ ఎంతో ఉపయోగపడుతుందనివారికి సూచించారు.అదేవిధంగా హెల్మెట్ లేని ప్రయాణం చేసినట్లయితే పెట్రోల్ బంకుల్లో సైతం బైకులలో పెట్రోల్ పోయరని సూచించారు. తప్పనిసరిగా వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. దీంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.ప్రతినిత్యం రహదారిపై వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పోలీస్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా తగినంత సరఫరా చేయాలి




**నడిగూడెం జనవరి 03,మన సాక్షి:**

రైతులు ఇబ్బందులు పడకుండా తగినంత యూరియాను సరఫరా చేయాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం నందు యూరియా పంపిణీ పట్ల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరకు వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్,మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.మండల వ్యవసాయ అధికారి మల్సూర్ మాట్లాడుతూ నడిగూడెం,వల్లాపురం,కాగిత రామచంద్రపురం,తెల్లబల్లి పిఏసియస్ కార్యాలయాల్లో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఏఈఓ పిచ్చయ్య,వార్డు నాయకులు రాము,రియాజ్ గోపినాధ్,విజయరామారావు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి,కోటయ్య,కార్యాలయ సిబ్బంది శ్రీను, ఉపేందర్,
ప్రతాప్,సాయి,రైతులు పాల్గొన్నారు.

# రాజకీయంగా మహిళలు ఎదగాలి

**అర్వపల్లి , డిసెంబర్ 3 మన సాక్షి**



మహిళలు రాజకీయంగా ఎదగాలని అన్ని పదవులను సమర్ధవంతంగా నిర్వహించే శక్తి సామర్థ్యాలను పొందాలని అణిచివేతకు భయపడకూడదని మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.
జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లాలో రెండు రోజులపాటు జరిగే కార్యక్రమాలను అర్వపల్లి మండల కేంద్రంలోని ప్రారంభించి మాట్లాడారు. మహిళలకు 33% రిజర్వేషన్ సాధించడంలో తాను కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.
సర్పంచి వార్డు నెంబర్లు ఎంపీపీ జడ్పీటీసీలే కాకుండా, జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా, ముఖ్యమంత్రిగా ప్రధాన మంత్రులుగా రాష్ట్రపతిగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. మహిళలు తలుచుకుంటే కానిది ఏమీ లేదని, ఇబ్బందులు వచ్చిన అక్రమ కేసులు బనాయించిన, నమ్మిన వారు ద్రోహం చేసిన భయపడకుండా ముందుకే వెళ్లాలని ఎక్కడ ఆగొద్దు అని అన్నారు. భయపడి ఆగిపోతే మన ప్రస్థానం అంతటితోనే ముగుస్తుందని కాబట్టి చీకటి పడిన వెలుతురు లేకుండా ముందుకే వెళ్లాలని మహిళలకు విద్యార్థులకు తెలిపారు. జనం బాట లో మహిళల స్పందన బాగుందని ప్రజలు తనను అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు జిల్లా అధ్యక్షురాలు సూరారం కృష్ణవేణి తో పాటు జాగృతి మహిళ నాయకులు, పాల్గొన్నారు, మహిళలు పెద్ద ఎత్తున కవితను చూసేందుకు, తరలివచ్చారు, అందరికీ నిదానంగా సెల్ఫీలు ఇస్తూ యోగ క్షేమాలు తెలుసుకుంటూ మాట్లాడారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నడిగూడెం జనవరి 03,మన సాక్షి:**



ప్రత్యేక పాఠశాలలు స్థాపించి బాలికల విద్య బాలికల సాధికారత కోసం పనిచేసిన మహా గొప్ప మహిళా నేత సావిత్రిబాయి పూలే అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.
కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా, నాగవరపు సరస్వతి రాము, గుండు మహీంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్,బాణాల కవిత నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు చిన్న శ్రీను,గుండు విజయరామారావు,కత్తి విజయ్,కాసాని శివ కృష్ణ, దున్నా రాజు,
పాతకోట్ల రాము,మౌలాన,
బీరవల్లి తరుణ్ రెడ్డి,మామిడి రామ కృష్ణ,బెల్లంకొండ సాయి, నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నేతలను నిలదీస్తా

జాగృతి జనం బాటలో కల్వకుంట్ల కవిత.

**తుంగతుర్తి జనవరి 03,మన సాక్షి:**



మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామ శివారులో ఉన్న రుద్రమ చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని గత ప్రభుత్వం రెండు సార్లు ఎన్నికలు హామీలు ఇప్పించి నేటికి ఆచరణలో పెట్టకపోవడం పై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టిఆర్ఎస్ నాయకులపై తీవ్రహాగ్రం వ్యక్తం చేశారు. శనివారం జనం బాట కార్యక్రమంలో భాగంగా వెలుగు పెళ్ళిలోని రుద్రమ చెరువును జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారం కృష్ణవేణి నాయకులతో కలిసి పరిశీలించి ఆమె మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం ఆ నాయకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు ఈ సుమారు ఒక కిలోమీటర్ కు పైగానే కాలువను తవ్వితే గోదావరి జలాలు ఈ చెరువులోకి వస్తాయని ఆమె అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో శ్రీరామ్ సాగర్ కాల్వల ద్వారా ఈ రుద్రమ చెరువు లోపలికి వచ్చే కాలువను కూడా పూర్తి చేయలేదని ఆమె ధీయబెట్టారు. ఇక పోతే ఇప్పుడున్న నూతన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా రెండు సంవత్సరాలు దాటినప్పటికీ నిధులు సరిగా లేక గతంలో చేసిన కాంట్రాక్టర్లు కూడా డబ్బులు ఇవ్వలేక నిర్లక్ష్యంతో ప్రభుత్వ అధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు పరిపాలన చేస్తున్నారని ఇప్పటికైనా గ్రహించి ప్రజాక్షేత్రంలో పరిపాలనను జాగ్రత్తగా నడుపుతూ ప్రభుత్వం పథకాలను పెట్టడమే తప్ప వాటిని ఎలా అమలు చేయాలి.

## చేపూర్ సావిత్రిబాయి పూలే జయంతి

**గుర్రంపోడు, జనవరి 3, మన సాక్షి:**



భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం రోజున చేపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**గుర్రంపోడు, జనవరి 3, మన సాక్షి:**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి శ్రీనయ్య మరియు జిల్లా కార్యనిర్వాహక సభ్యులు రేపాక నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జాల యాదయ్య, ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల విద్య కోసం, మహిళా చైతన్యం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కూనూరు సైదిరెడ్డి, దేవాలయ చైర్మన్ జాల పేద సత్తయ్య, వెంకటయ్య, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి (ఎస్.ఓ) విజయశ్రీ, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాల్వాయి విద్యార్థుల మేధస్సుకు గుర్తింపు

### రాష్ట్ర స్థాయికి 'బియ్యం వ్యర్థాల శుద్ధీకరణ' యంత్రం

**గుర్రంపోడు, జనవరి 03, మన సాక్షి:**



గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆలోచనలకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చని పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరూపించారు. వారు రూపొందించిన "బియ్యంలోని వ్యర్థాలను వేరు చేసే స్వయం చాలిత నమూనా" రాష్ట్ర స్థాయి విజ్ఞాన మేళాకు ఎంపికై అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాఠశాల స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు ఒక ప్రయోగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఇదే తొలిసారి కావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.సాధారణంగా గృహిణులు బియ్యం వండే ముందు వాటిలోని రాళ్లు, పొట్టును వేరు చేయడానికి ఎంతో సమయం వెచ్చిస్తుంటారు. ఈ సమస్యకు పరిష్కారంగా విద్యార్థులు తమ మేధస్సుతో ఒక యంత్రాన్ని తయారు చేశారు. విద్యుత్ సహాయంతో నడిచే ఈ పరికరం, బియ్యంలోని వ్యర్థాలను అతి తక్కువ సమయంలో వేరు చేసి స్వచ్ఛమైన బియ్యాన్ని అందిస్తుంది. విద్యార్థుల ఈ వినూత్న ఆలోచనను ఎంపిక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు.
విజయలక్ష్మి.. గైడు.టీచర్ శ్రీనివాస్. మాట్లాడుతూ.. విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి ఈ ప్రయోగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మార్గదర్శక ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషితోనే ఈ విజయం లభించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల గ్రామస్తులు, విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కారం

**సూర్యాపేట రూరల్, 03 జనవరి, మనసాక్షి**



సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని శనివారం రాయినిగూడెం 11 వార్డులో త్రాగునీటి సమస్య ఉందని 11 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీసభ్యులు రా%శీ%రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి ని కలిసి మా వార్డులో నీటి సమస్య ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆ సమస్యను పరిష్కారం దిశగా గ్రామంలో నీటి సమస్య ఏర్పడితే ప్రజలకు ఇబ్బంది కలగకూడదని వెంటనే స్పందించి రాయిని గూడెం కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు వార్డు లో బోర్ వేయించారు. మా సమస్యకు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించిన ఏఐసీసీ సభ్యులు రా%శీ%రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డికి 11వ వార్డు ప్రజల పక్షానవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగబోయిన మధు యాదవ్, ఏలుగురి వీరయ్య గౌడ్, వెంకటేశం గౌడ్, నంద్యాల బిక్షం రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,తంగేళ్ల రజినీకాంత్ రెడ్డి,ఎడ్ల ఉపేందర్, జంగలి సైదులు, వెలగబోయిన నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత..ప్రతి ఒక్కరి బాధ్యత..!

### నిబంధనలు పాటిద్దాం..ప్రాణాలు కాపాడుకుందాం

### జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ, జనవరి 03, మన సాక్షి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ మాసోత్సవాల ప్రారంభ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, ప్రజలలో అవగాహన పెంపొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, బస్సు స్టాండ్లు, ప్రధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఆటో,లారి డ్రైవర్ లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు ద్వారా విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలు తగిలి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే ఉద్దేశంతో " నో హెల్మెట్ %-% నో పెట్రోల్ " అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడుటలో మీ వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని స్పష్టం చేశారు. అలాగే ప్రతి వాహనదారుడు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కాబటిఅటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూనే, అవసరమైన చోట కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మరోసారి "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత %-% నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య,ఎస్.బి సీఐ రాము, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,డి.టి.ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి 195వ జయంతి





**తుంగతుర్తి మన సాక్షి జనవరి 3.**

తుంగతుర్తి పట్టణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసిన బి.ఆర్.ఎస్ మండల నాయకులు తాడికొండ సీతయ్య ఆధ్వర్యంలో అదేవిధంగా బిజెపి నాయకులు కత్తుల నరేష్ తప్పెట్ల సందీప్ ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతిలో పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంకూర్ సుదర్శన్ అనిల్ ఆధ్వర్యంలో పూలే సావిత్రిబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరుపుకొని ఆమె చేసిన సేవలు వెల్లడించారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన బొట్టుగూడ హైటెక్ హై స్కూల్

**ఘనమైన చరిత్ర నుండి ఆధునిక హంగుల వరకు"**

**నల్లగొండ, జనవరి 3, మనసా క్షి**



నల్గొండ పట్టణ విద్యా చరిత్రలో బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. నిజాం కాలంలో ఒక చిన్న అద్దె భవనంలో మొదలైన ఈ పాఠశాల ప్రస్థానం, నేడు అత్యాధునిక వసతులతో కూడిన కార్పొరేట్ స్థాయి భవనంగా ఎదిగింది."

సుమారు పది కోట్ల రూపాయలతో హైటెక్ అంగులతో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో బొట్టు కూడా స్కూలును కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతనంగా నిర్మించారుఈ ఉన్నత పాఠశాల ను ప్రారంభించడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్వరలో ముహూర్తం పెట్టనున్నారు.

**నాటి ప్రస్థానం: బాషీర్ బాగ్ నుండి బొట్టుగూడకు:**

ఈ పాఠశాల నిజాం కాలంలోనే ప్రారంభమైంది. తొలుత ఇది బాషీర్ బాగ్‌లోని ఒక ప్రైవేట్ భవనంలో 'మిడిల్ స్కూల్'గా నడిచేది. 1965-67 ప్రాంతంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల కృషితో ఇది ఉన్నత పాఠశాలగా హై స్కూల్ మారింది. 1967 నవంబర్‌లో పాత భవనం శిథిలావస్థకు చేరడంతో, పాఠశాలను బొట్టుగూడలోని పజ్జూరి దొర గారి భవనంలోకి మార్చారు. అప్పటి నుండి ఇది 'బొట్టుగూడ స్కూల్'గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది.

**విద్యా వైభవం - క్రమశిక్షణ:**

నాడు ఈ పాఠశాలలో తెలుగు, ఉర్దూ మాధ్యమాలు ఉండేవి. కేవలం పుస్తక పాఠాలే కాకుండా.. తోటపని, ఆటపాటలు, సైన్స్ ప్రయోగాలు మరియు రేడియో ద్వారా వార్తలు వినడం వంటి వినూత్న కార్యక్రమాలతో విద్యార్థులను తీర్చిదిద్దేవారు. ఎందరో గొప్ప ఉపాధ్యాయులు ఇక్కడ పనిచేశారు. ఇక్కడ చదువుకున్న ఎందరో విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఈ పాఠశాల క్రమశిక్షణకు నిదర్శనం. నేటి ఆధునిక రూపం. ప్రతీక్ ఫౌండేషన్ వితరణ:

కాలక్రమేణా భవనం పాతబడటంతో, విద్యార్థుల సౌకర్యార్థం గౌరవనీయులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఈ పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. ఆయన తన కుమారుడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా కోట్ల రూపాయల వ్యయంతో అద్భుతమైన నూతన భవనాన్ని నిర్మించారు.

నాలుగు అంతస్తుల భవనం: ఆధునిక ఇంజనీరింగ్ హంగులతో విశాలమైన తరగతి గదులను నిర్మించారు.

**అత్యాధునిక వసతులు:**

డిజిటల్ క్లాస్ రూమ్స్, ఏసీ క్లాస్ రూములు, లిఫ్టులు అత్యాధునిక సైన్స్ లాబ్స్, లైబ్రరీ,విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించారు. కార్పొరేట్ లుక్: ఒక ప్రభుత్వ పాఠశాల కూడా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండగలదని ఈ భవనం నిరూపిస్తోంది. నిన్నటి తరం ఉపాధ్యాయుల కృషి, నేటి ప్రజా ప్రతినిధుల సంకల్పం వెరసి.. బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను, కార్పొరేట్ వసతులను అందిస్తున్న ఈ పాఠశాల నల్గొండ జిల్లాకే గర్వకారణం. సుమారు 50 సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో ఆధునిక వసతులను కల్పించారు. పాఠశాల ప్రారంభోత్సవానికి ముస్తాబు కావడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఉచిత వైద్య శిబిరం.



**నల్లగొండ, జనవరి 3,మన సాక్షి**

రేవతి రామ కృష్ణా మెమోరియల్ వాలంటరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ గుండ్లపల్లి సాయి మల్లిక్ సహాయ సహకారములతో నల్లగొండ పట్టణంలో ఉన్న సావర్కర్ నగర్ కాలనీ ప్రాంతంలో గల రెండు అంగన్వాడీ కేంద్రాల్లో 30మంది పిల్లల కు, వారి తల్లి తండ్రులకు ఆ ప్రాంతంలో గల స్త్రీలకు వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దేవులపల్లి శేషగిరి రావు మాట్లాడుతూ సావర్కర్ నగర్, గాంధీనగర్ ప్రజల కోసం మరిన్ని అల్లోపతి, ఆయుర్వేద, హోమియో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయిస్తానని చెప్పినారు. డాక్టర్ గుండ్లపల్లి సాయి మల్లిక్ మాట్లాడుతూ ఈ లాంటి స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలకు సేవలు అందించటానికి ముందుకు రావాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు అంబర్ల యాదమ్మ గారు, డి. వినోద గారు కాలనీ కి చెందిన పెద్దలు యువతి యువకుల తో పాటు సంస్థ సభ్యులైన రేవతి, శ్రీనివాస్, క్రాంతి, నాగరాజు, ప్రభాకర్ సైదులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులకు సంస్థ అధ్యక్షుడు దేవులపల్లి శేషగిరి రావు కృతజ్ఞతలు తెలిపారు.

# గురు స్వాములకు సన్మానం

**చింతపల్లి. జనవరి 3 మనసాక్షి..**



కార్తీక మాసం ప్రారంభం నుండి చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలోని కృష్ణ పంప్ హౌస్ ఎదురుగా నెలకొని ఉన్న శ్రీ శబరి కొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు 300కు పైగా ఈసారి మాలాధారణ ధరించి 41 రోజులు కఠిన దీక్షలు చేపట్టి అయ్యప్ప స్వాములు దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తుంటారు. చివరిగామల్లోజు దెంగుతా గురుస్వామి, మట్ట యాదయ్య గురుస్వామి, కనిగిరి గోవర్ధన్ గురుస్వామి, శేఖర్ గురుస్వాములు శనివారం ఇరుముడులు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కాశ గోని వెంకటయ్య వెంకటయ్య శబరి కొండకు వెళ్లి ఇరుముడలతో వెళుతున్న స్వాములను కలుసుకొని వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వైద్యుల ప్రవీణ్ శర్మ అంజన్న గురుస్వామి , బాదేపల్లి పులి రాజు స్వామి, మట్ట జంగయ్య గౌడ్, పోలేపల్లి రాంనగర్ సర్పంచ్ దొంతగోని యాదమ్మ, యాచారం మండలం మాజీ జెడ్పీటిసి దంపతులు చిన్నోళ్ల యాదమ్మ యాదయ్య, గోవిందరాజు, రవి,పండు, అభిలాష్,లక్ష్మణ్ సాగర్,పోలపల్లి నరేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన డిసిసి అధ్యక్షుడు.

**నలగొండ, జనవరి 3, మన సాక్షి.**



నల్గొండ జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ని శనివారం డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ తెలియజేశారు. ప్రజాపరిపాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇరువురు చర్చించినారు అంతేకాదు ప్రభుత్వ పథకాలు మరింత ముందుకు తీసుక పోవడం కోసం కలెక్టర్ గా చేస్తున్న అన్ని పనులకు సహకరిస్తామని కైలాష్ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు,జిల్లపల్లి పరమేశ్,నాగార్జున,సచిన్, వినీత్,కౌశిక్, తదితరులు పాల్గొనారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**నల్లగొండ,జనవరి 3,మనసాక్షి.**



ప్రముఖ విద్యావేత్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను చక్రహరి రామరాజు జిల్లా అధ్యక్షుడు బిసి సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక గడియారం సెంటర్లోని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి చక్రహరి రామరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల సత్యనారాయణ, కాసోజు విశ్వనాథం, నల్ల సోమ మల్లన్న, సొల్లేటి ప్రభాకర్, కంది సూర్యనారాయణ, కేశ బోయిన శంకర్ ముదిరాజ్, నకిరేకంటి కాశయ్య గౌడ్, పసుపులేటి సీతారాములు, రాపోలు పరమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, కొన్నే శంకర్ గౌడ్, చొల్లేటి రమేష్, జెల్లా ఆదినారాయణ, గంజి బిక్షమయ్య నేత, కొడదల ఎల్లంరాజు, నేలపట్ల చంద్రశేఖర్, నల్ల మధు యాదవ్, మాధవి, టీఎన్జీవో ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం


**వేములపల్లి జనవరి 03 మన సాక్షి**




సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి . రమేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ హాజరై ముందుగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% సావిత్రిబాయి పూలే ఆశయాలు మరువలేనివని అన్నారు. ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి దేశానికి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఆమె స్త్రీల కోసం, స్త్రీల అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటం చేసి ఎన్నో పాఠశాలలు నిర్మించిన స్ఫూర్తి దాత సావిత్రి బాయి అన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, మాజీ సర్పంచ్ లు జడ రాములు యాదవ్, నాగవెల్లి మధు , వార్డు మెంబర్ హాజీ, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోపా క్యాలెండర్ ఆవిష్కరణ.

**నల్లగొండ,జనవరి 3, మనసాక్షి.**




పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ను శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావిరాల నరసయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ సంఘం తరపున క్యాలెండర్ ముద్రించి ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు క్యాలెండర్ మంచి చెడులను నిర్ణయించే దిక్సూచిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు, పావని వెంకటేశ్వర్లు నేత,ముషం వెంకటేశ్వర్లు నేత, పున్న అంజయ్య నేత,మద్దూరి శ్రీహరి నేత, రాపోలు వెంకటేశ్వర్లు నేత, చిట్టిప్రోలు యాదగిరి నేత, కుక్కడాల ఏడుకొండలు నేత, గంజి సుదర్శన్ నేత, చిలుకూరి పరమాత్మ నేత, చిట్టిప్రోలు యాదగిరి నేత, వనం బుచ్చయ్య నేత, ఆనందపు ఆదినారాయణ, నేత, పున్న రవీందర్ నేత, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయురాలుగా స్త్రీల ఔన్నత్యాన్ని చాటిన సావిత్రి బాయి పూలె

**శాలిగౌరారం జనవరి 3 మనసాక్షి**



భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసి స్త్రీల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గొప్ప మహిళా మూర్తి సావిత్రి బాయు పూలె అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,బిసి సెల్ జిల్లా కార్యదర్శి నిమ్మల క్రిష్ణమూర్తి,లింగోటం సర్పంచ్ వంగూరి కవిత వెంకన్న,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోల్దాసు నరేష్,మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇబ్రహీం,సోషల్ మీడియా ఇంచార్జ్ అన్నెబోయిన అనిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్,తిరుమలాయినిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కర్నాటి క్రిష్ణ,మండల నాయకులు కడారి అంజయ్య,ఐతగోని వెంకన్న,ఐతగోని సైదులు,ఎల్లంకి సైదులు,జోలం రమేష్ యాదవ్,తాటిపాముల నర్సింహ,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యి ఐ నాయకులు కప్పల సైదులు,వాడపల్లి సైదులు,చిల్లంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప ఉద్యమ కారిణి సావిత్రి భాయ్ పూలే

**చింతపల్లి. జనవరి 3 మనసాక్షి.**



ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన గొప్ప ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే అని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు శనివారం .తీదేడు గ్రామంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథి గా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్,మొరుపోజు రాజేశ్వరి,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గడ్డం సురెందర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,గ్రామ వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,దాసరి కలమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,గ్రామ పెద్దలు ఉలుపాల శేఖర్ రెడ్డి,మద్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య యాదవ్,ఇడమోని శ్రీను యాదవ్,పంబలి చెన్నయ్య,వీరమల్ల వెంకటయ్య,మొరుపోజు రాజు,మాదగోని మోహాన్ గౌడ్,ఉడుత యాదగిరి,ఉపాధ్యాయులు సి.హెచ్ పద్మ,వై శ్రీరాములు,
జి.దేవ కుమార్,పి.శ్రీరాములు, పి.వాసుదేవరెడ్డి,ఈ.విష్ణుకాంత,యల్.రాంరెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,లింగయ్య,సుఫియా బేగం,హారిక,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి గుడి అభివృద్ధికి కృషి చేద్దాం

**చింతపల్లి. జనవరి 3 మన సాక్షి..**



కాకతీయుల కాలంలో గత 800 సంవత్సరాల క్రితం గొడకొండ్ల గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి మందిరాన్ని ఆనాటి రాజ పాలకులు నిర్మించడం ఎంతో చెప్పుకోదగ్గ విషయమని గొడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య అన్నారు. శనివారం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని వారు సందర్శించి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వాణి సాదరంగా ఆహ్వానించి వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాలతో సన్మానం అందజేశారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గొడకొండ్ల గ్రామంలోని నూతన పాలకవర్గం కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి పాటు పడుతూ మన గ్రామంలో నెలకొని ఉన్న పురాతన దేవాలయం మందిరాన్ని కూడా అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి దేవాలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నడుము బిగించాలన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి మందిరాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి పరిచేందుకు ప్రతి ఒక్కరు ముందు కు రావాలన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజి లో మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**రామసముద్రం జనవరి 3 మన సాక్షి..**

రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్తు పూల బాట వేసుకోవాలని సూచించారు. ఇందులో యన్.ఎస్.ఎస్ అధికారి సత్యనారాయణ, అధ్యాపకులు రవీంద్ర, మైనుద్దీన్,వేదవతి, శివ,శ్రీనివాసులు,దశరథ రామ్ రెడ్డి,గిరిజ,భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 5న ముసాయిదా ఓటరు జాబితా పై సమావేశం

**శంకర్‌పల్లి: జనవరి 03: (మన సాక్షి):**



ఎన్నికల సంఘం ఆదేశానుసారం శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 1న ముసాయిదా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఈనెల 5న శంకర్‌పల్లి మున్సిపాల్టీ ముసాయిదా ఓటరు జాబితా పై అన్ని పార్టీల అధ్యక్షుల, కార్యదర్శులతో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు మీటింగ్ ఉంటుందని కమిషనర్ యోగేష్ తెలిపారు. పార్టీల ముఖ్య నాయకులు పాల్గొని, సెకండ్ ఆర్డినరీ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితా పై సూచనలు, సలహాలు ఇవ్వాలని, కమిషనర్ కోరారు.

# మృతుడి కుటుంబానికి ట్రాక్టర్ యూనియన్ అండ

**గుర్రంపోడు, జనవరి 03, మన సాక్షి:**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని కోయిగురోని బావి గ్రామపంచాయతీ వెంకటాపురం గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ముందుకొచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొండలు కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో, యూనియన్ సభ్యులందరూ కలిసి రూ. 46,000 నగదును సేకరించారు. శనివారం రోజున మృతుడి స్వగృహానికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు కొండలుకు భార్య, కూతురు మరియు కుమారుడు ఉన్నారు.
దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న తోటి వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ట్రాక్టర్ యూనియన్ సభ్యుల ఉదారతను గ్రామస్తులు మరియు మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కంగ్టి, జనవరి 03, మన సాక్షి :-**

సీఎం సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) పేదలకు వరమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం కంగ్టి మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించిన మంజూరైన చెప్పులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలంలో ఎడ్లరెగడి తండా చెందిన లక్ష్యం భాయి రూ.9 వేలు, చాప్టా (కే) గ్రామానికి చెందిన లింగాయత్ శివనాథ్ కు రూ.18 వేలు,రాసోల్ గ్రామానికి చెందిన పవన్ కుమార్ కు రూ.25 వేలు చెక్కులను లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే అందజేశారు.

# సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి



**కంగ్టి, జనవరి 03, మన సాక్షి :-**

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కంగ్టి మండల దామరగిద్ద ( పీఎం ) గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శనివారం ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సంద సుభాష్, బీజేపీ అధ్యక్షుడు నాందేవ్, ఉపాధ్యక్షుడు అనిల్, మాజీ ఎంపిటిసి సాయిలు, వివోఏ శ్రీపతి, వార్డు సభ్యులు పండరి, విట్టల్,గ్రామ పెద్దలు యూత్ జ్ఞానేశ్వర్ పటేల్,బి. జ్ఞానేశ్వర్, జ్ఞానేశ్వర్, కృష్ణ,పండరి, చింటూ ప్రశాంత్, శంకర్ తదితరులు ఉన్నారు.

# సరైన పత్రాలు లేని వాహనాలు స్టేషన్ కు తరలింపు

**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 3 మన సాక్షి**



కుషాయిగూడ,నేరేడ్ మెట్ పోలీసుల సంయుక్త వాహన తనిఖీలు.
కుషాయిగూడ, నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సైనిక్‌పురి ఎక్స్ రోడ్ వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా నేరేడ్మెట్ సీఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ తనిఖీల్లో మొత్తం 25 మంది పోలీసులు పాల్గొన్నారు. వాహనదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించగా, సరైన పత్రాలు లేని 15 వాహనాలను గుర్తించి, నిబంధనలు పాటించని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నాము. వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇటువంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.

# సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 3 మనసాక్షి**



భారత దేశంలోనే తోలి మహిళ ఉపాధ్యాయరాలు సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా సావిత్రి భాయ్ పూలే కి పూల మాలా వేసి శుభాకాంక్షలు తెలిపిన గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశయాలనీ దేశ ప్రజలు అందరూ తూచ తప్పకుండా పాటించాలని తేలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, జనరల్ సెక్రటరీ భైరు అనిల్, సిద్ధి రాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి 03 జనసేన మన సాక్షి**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణ మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలకు ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికీ నుమరుగవుతున్నాయని అన్నారు.ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు, విజయలక్ష్మి, సుశీల, నాగలక్ష్మి, సత్యవాణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవి, విజయేందర్ రెడ్డి, బాలరాజు, వెంకటేశ్వర్లు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, శివమామరెడ్డి, పాలం శ్రీను, ఎం,ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ పై మియాపూర్ పోలీసులు అవగాహన

**శేరిలింగంపల్లి 03జనసేన మన సాక్షి**




మియాపూర్ బస్ డిపో%-%1లో బుధవారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీపీ మేడ్చల్ ట్రాఫిక్ రంజన్ రథన్ కుమార్, ఏడీసీపీ వీరన్న, ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్‌తో పాటు ఆర్టీసీ, ఆర్టీఓ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మియాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.


# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**శంకర్‌పల్లి: జనవరి 03: (మన సాక్షి):**



శంకర్‌పల్లి ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు విద్యార్థుల సమక్షంలో, వార్డెన్ జయప్రద ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం హాస్టల్ వార్డెన్ జయప్రద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయప్రద మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని తెలిపారు. సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి మహిళ నడవాలని హాస్టల్ వార్డెన్ జయప్రద పిలుపునిచ్చారు.

# సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శం



**కంగ్టి, జనవరి 03, మన సాక్షి:-**

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రిబాయి పూలే 195వ జయంతి పురస్కరించుకొని శనివారం కంగ్టి మండల వ్యాప్తంగా ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగ్ శెట్టి, ఉపాధ్యాయులు ధానయ్య, లక్ష్మయ్య, పాల్ సుందర్ రాజ్, గ్రాము యువకులు శంకర్ యాదవ్, భూరే లక్ష్మన్, బోర్రన్ యాదు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రమాదేవి తదితరులు ఉన్నారు.

## ఇస్తిమా ఏర్పాట్లు పరిశీలించిన నిస్సార్ అహమ్మద్



**రామసముద్రం జనవరి 3 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే ఇస్తిమా ముఖ్య ఉద్దేశం అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలంలో ఈనెల 7, 8 తేదీలలోజరిగే ఇస్తిమా ఏర్పాట్లు మత పెద్దలతో కలిసి నిస్సార్ అహమ్మద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం, పరోపకారం, ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన చేయడం అని వెల్లడించారు. ఇస్తిమాకు హజరైన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతోందని వివరించారు. ప్రతి ముస్లిం క్రమశిక్షణతో ఇస్తిమాకు హజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. రామసముద్రంలో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిటీసీ మస్తాన్ , సందూరి సర్దార్ బాషా,షంషీర్, బషీర్,జబీఉల్లా టి.మస్తాన్, రియాజ్, సిరాజ్ బాషా, సయ్యద్ బాషా, జావేద్, చాంద్ బాషా, బాబా, బాబు, యూనస్, ఖిజర్ ఖాన్, ఎన్. నవాజ్, అబ్దుల్, నవాజ్ పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లల గుర్తింపు, రక్షణే లక్ష్యం




**శేరిలింగంపల్లి 03 జనవరి మన సాక్షి**

సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో జనవరి 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ %- XII% కార్యక్రమానికి సంబంధించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించినట్లు విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ క్సియ్ ముఖ్య ఉద్దేశ్యం తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం, భిక్షాటన, చెత్త సేకరణ, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, వెట్టి చాకిరీలో చిక్కుకున్న పిల్లలను గుర్తించి రక్షించడం అని తెలిపారు. సమావేశంలో విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం,ఏసీపీ ఎస్. కృష్ణ ప్రసాద్,రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కె. నరేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ రాజా రెడ్డి,రంగారెడ్డి జిల్లా బాల రక్ష భవన్ సహ సమన్వయకర్త తిరుమలాదేవి,అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ రాష్ట్ర సమన్వయకర్త వెంకటేశ్వర్లు,రంగారెడ్డి జిల్లా సహాయ కార్మిక కమిషనర్ సత్యనారాయణ,మేడ్చల్ జిల్లా సహాయ కార్మిక కమిషనర్ లక్ష్మీపతి,రంగారెడ్డి జిల్లా ఆరోగ్య అధికారి అంబిక,రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,సంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె. విష్ణుమూర్తి,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ పి. యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**కంగ్టి, జనవరి 03, మన సాక్షి :-**

కంగ్టి మండలం ముర్కుంజాల్ గ్రామ సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్,ఉప సర్పంచ్ విజయ్ పటేల్ లను మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి విజయపాల్ రెడ్డి అభినందించారు. శనివారం కల్హేర్ మండల ఖానాపూర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే సర్పంచ్,ఉప సర్పంచ్ కు ఆయన శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయ గౌడ్, నారాయణరెడ్డి, బాల్ రెడ్డి, సుభాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మీసాల శంకర్, బంజ రమేష్, బాలయ్య, మల్లయ్య, మైపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**శంకర్‌పల్లి: జనవరి 03: (మన సాక్షి):**




శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో శనివారం సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరెస్పాండంట్ సంజిత్ కుమార్ సావిత్రి భాయి ఫూలే చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. తొమ్మిదేళ్ల వితంతువులకు వివాహాలు చేసేవారు. వారి కాళ్లమీద వారు నిలబడేలా చేసేవారు. అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె స్కూల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత పాల్గొన్నారు.

# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రజాభిప్రాయ సేకరణకు సంపూర్ణ మద్దతు.

### కృష్ణాజిల్లాల ఉద్యమకారుడు సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్.

**నారాయణపేట టౌన్, జనవరి 03 మనసాక్షి:-**



నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బాపనపల్లి సర్పంచ్, సామాజిక కార్యకర్త, కృష్ణా జలాల హక్కుల ఉద్యమకారుడు గవినోళ్ళ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణానది జలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును చట్టపరంగ అడ్డుకొని అలాగే తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సామాజిక కార్యకర్తగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రైతుల అవసరాల కోసం చట్టబద్ధంగా రూపొందించిన న్యాయమైన ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు అని అన్నారు. నారాయణపేట, కొడంగల్ ప్రాంతం ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఈ ఎత్తిపోతల పథకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంత వాసులకు సాగునీరు అందాలి, రైతులకు భరోసా కలగాలి, పచ్చని పంటలు పండాలి, ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి అని అన్నారు. వలసలు తగ్గి ఉపాధి అవకాశాలు పెరగాలని అన్నారు.

**ఈనెల 8న ప్రజాభిప్రాయ సేకరణ ::**

ఈ నేపథ్యంలో ఈ నెల 8న పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో దామరగిద్ద, దౌల్తాబాద్ మండలాల్లో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు నా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణ రైతుల ప్రజల అభిప్రాయాలు వెల్లడించేందుకు ముఖ్యమైన వేదిక అవుతుందన్నారు. ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రాజెక్టు భూసేకరణ కొరకు భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్లో ఉన్న నష్టపరిహారం డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ ప్రాజెక్టు కొరకు ప్రజల నుండి ప్రజాభిప్రాయాలను సేకరించి పర్యావరణ మంత్రిత్వ శాఖ వెంటనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు.

# పులులతోనే అడవులకు మనుగడ !



పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని,
పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3–4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.



# తెలుగు భాష వల్ల మనకు గుర్తింపు

**జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా**

గుంటూరు: తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మనిషికి పుట్టుకతోనే మాతఅబంధం, భాషాబంధం ఏర్పడతాయన్నారు. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది అని తెలిపారు. మనందరం భాష వల్ల బంధువులం అని అన్నారు. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి అని చెప్పారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో ఛ జరగాలి అని కోరారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.